ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 23.02.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ తొలి గవర్నర్ జనరల్ - చక్రవర్తి రాజగోపాలాచారి జీవితాన్ని గుర్తుచేసే రాజాజీ ఉత్సవ్‌ను న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరుపుకుంటున్నారు.

2. భారతదేశాన్ని వైద్య రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని – కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు.

3. భారత టాక్సీ సర్వీస్ - ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైన క్యాబ్ సేవలుగా మారుతుందని - కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

4. ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------

**NEW-RAJAJI**

భారతదేశ తొలి గవర్నర్ జనరల్ - చక్రవర్తి రాజగోపాలాచారి జీవితాన్ని గుర్తుచేసే రాజాజీ ఉత్సవ్‌ను న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో చక్రవర్తి రాజగోపాలాచారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు చక్రవర్తి రాజగోపాలాచారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ... చక్రవర్తి రాజగోపాలాచారి భారతదేశానికి గొప్ప పుత్రుడని అన్నారు. రాజాజీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. న్యాయవాద వృత్తి,

స్వాతంత్ర్య పోరాటం, సామాజిక, ఆర్థిక సంస్కరణలు, ప్రాచీన భారతీయ గ్రంథాలు, రాజకీయాల్లో ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.

**బైట్ - రాష్ట్రపతి**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ... వలసవాద ప్రభావం నుండి భారతదేశం పైదొలగడం అనేది ఒక సంఘటన కాదని, ఇది పాలన, చట్టం, విద్య, సంస్కృతి, జాతీయ గుర్తింపు పట్ల కొనసాగుతున్న పరివర్తన అన్నారు.

**బైట్ - ఉప రాష్ట్రపతి**

**NSD**

------------------------

## PM - RAJAJI UTSAV

రాజాజీ ఉత్సవ్ అనేది - రాజగోపాలాచారి దేశానికి చేసిన గొప్ప కృషిలోని విభిన్న అంశాలను వెలుగులోకి తెస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భారతదేశ విధి విధానాలను రూపొందించిన వారిని గౌరవించాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. రాజాజీ ఒక మహోన్నత పండితుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆలోచనాపరుడని మోదీ పేర్కొన్నారు. రాజాజీ జీవితం - సమగ్రత, దేశం పట్ల అచంచలమైన నిబద్ధత కలిగి ఉందని ప్రధానమంత్రి అన్నారు. రాజాజీ ఉత్సవాన్ని సందర్శించి ప్రేరణ పొందాలని మోదీ ప్రజలను కోరారు.

**NSD**

------------------------

## NADDA-HEALTHCARE

భారతదేశాన్ని వైద్య రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని - ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన అడ్వాంటేజ్ హెల్త్‌కేర్ ఇండియా 8వ ఎడిషన్ సందర్భంగా మాట్లాడుతూ

నడ్డా.... వైద్య ప్రయాణాన్ని దేశాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సహకార మార్గంగా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. కార్డియాలజీ, ఆంకాలజీ, అవయవ మార్పిడి, ఆర్థోపెడిక్స్, న్యూరోసైన్స్‌తో సహా విస్తృత శ్రేణి ప్రత్యేకతలలో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులు, ఆధునిక ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు అధునాతన చికిత్సను అందిస్తున్నాయని మంత్రి అన్నారు.

**NSD**

-----------------------

**SARBANANDA SONOWAL**

కేంద్ర నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు 1,500 కోట్ల రూపాయల విలువైన వివిధ ఓడరేవు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నౌకాయాన రంగానికి సంబంధించిన 'VOC మారిటైమ్ హెరిటేజ్ మ్యూజియం'ను ప్రారంభించారు. 8 మెగావాట్ల గాలి మిల్లులు, 5 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఓడరేవు పరిధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద చేపట్టే పలు సేవా కార్యక్రమాలను కూడా ఆయన ప్రారంభించారు.

**NSD**

-----------------------

**REV. SHAH- BHARAT TAXI**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో భారత్ టాక్సీ డ్రైవర్లతో సంభాషించారు. భారత్ టాక్సీ డ్రైవర్లకు - వారి పనిపై యాజమాన్య హక్కులను కల్పించడం ద్వారా సాధికారత లభిస్తుందని అమిత్ షా అన్నారు. ఇటువంటి చర్యలు చేపట్టడం ద్వారా ప్రైవేట్ టాక్సీ సర్వీస్ కంపెనీలకు సంబంధించిన సమస్యలను అరికట్టడం, సహకార సంస్థకు కాకుండా డ్రైవర్లకు లాభాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు.

**BYTE- అమిత్ షా**

భారత టాక్సీ సర్వీస్ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైన క్యాబ్ సేవలుగా మారుతుందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

------------------------

**OCEAN SCIENCE CONGRESS**

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఈరోజు డోనా పౌలాలో - ప్రపంచ మహాసముద్ర విజ్ఞాన కాంగ్రెస్ 2026ను ప్రారంభించారు. మహాసముద్ర స్థితి, స్థిరమైన భవిష్యత్తు - అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సైన్స్ కాంగ్రెస్ - సముద్ర స్థితి, వాతావరణ స్థితిస్థాపకత, సముద్ర పర్యావరణ వ్యవస్థలు, స్థిరమైన నీలి ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెడుతుంది. సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ.... దేశ జనాభాలో దాదాపు 25 శాతం మంది తీరప్రాంతాల్లో నివసిస్తున్నారని, ఈ సందర్భంలో మత్స్య సంపద, పర్యాటకం, సముద్ర ఆర్థిక వ్యవస్థ, తీరప్రాంత స్థితిస్థాపకతకు ఇటువంటి చర్చలు చాలా ముఖ్యమైనవని అన్నారు.

**NSD**

------------------------

**JAYANT CHAUDHARY-CAMPAIGN**

స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ ద్వారా దేశంలో డిజిటల్ నైపుణ్య ఉద్యమాన్ని వేగవంతం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి దేశవ్యాప్తంగా "బడ్ నా హైతో యహ్ జుడ్ నా హై" అనే ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జయంత్ చౌదరి మాట్లాడుతూ... ఇండియా స్టాక్, స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ వంటి పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా దేశ డిజిటల్ బలం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఈ వేదికలు ప్రజా సేవలు, నైపుణ్యాభివృద్ధిలో అపూర్వమైన స్థాయిలో విస్తరించాయని అన్నారు. ఈ ప్రచారంలో భాగమవాలని ప్రజలను మంత్రి కోరారు.

**NSD**

------------------------

**SHEGAON-HEALTH FAIR**

మహారాష్ట్ర బుల్ఢాన జిల్లాలో ఎల్లుండి నుంచి ఈ నెల 28 వరకు జాతీయ ఆరోగ్య ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాన్ని ఆయుష్ మంత్రిత్వ శాఖ, అఖిల భారత ఆయుర్వేద సమ్మేళనం సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎల్లుండి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ షెగావ్ లో ఒక సమీక్షా సమావేశం నిర్వహించి, పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో, ఆయుష్ వైద్యాధికారులు, ఔషధ నిపుణులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, మందులను ఉచితంగా అందజేస్తారు.

**NSD**

------------------------

**DAY IMD WEATHER**

ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, తెలంగాణలలో ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న వారం రోజుల్లో దేశంలోని వాయువ్య ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రత 3 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతుందని ఐఎండీ తెలిపింది.

**NSD**

------------------------

**MEA AFGHANISTAN**

పవిత్ర రంజాన్ మాసంలో ఆఫ్ఘనిస్తాన్ భూభాగం పై పాకిస్తాన్ చేసిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనలో మహిళలు, పిల్లలతో సహా పౌరులు మృతి చెందారు. ఈ విషయంలో మీడియా ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... ఇది పాకిస్తాన్ తన అంతర్గత వైఫల్యాలను బహిర్గతం

చేయడానికి చేసిన మరొక ప్రయత్నమని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్  సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్రానికి భారత్ పూర్తి మద్దతునిస్తుందని జైస్వాల్ పునరుద్ఘాటించారు.

**NSD**

-----------------------

**SANJIO DP-I 23.02.2026**

**NEW-RAJAJI**

Rajaji Utsav, a celebration of the life and legacy of the first Indian Governor General of India Chakravarti Rajagopalachari is being celebrated at Rashtrapati Bhavan in New Delhi. On the occasion, President Droupadi Murmu has unveiled the bust of Chakravarti Rajagopalachari, at Rashtrapati Bhavan. The bust of Rajaji situated at the Grand Open Staircase near Ashok Mandap, replaced the bust of Edwin Lutyens.

Vice President C P Radhakrishnan, Union Ministers Jagat Prakash Nadda, Dr S Jaishankar, Dharmendra Pradhan, Gajendra Singh Shekhawat, Dr L Murugan and the family members of Chakravarti Rajagopalachari were also present on the occasion.

Addressing the gathering, the President said that Chakravarti Rajagopalachari was a great son of India. President Murmu added that Rajaji was gifted with multifaceted creativity and several dimensions. His contribution to the legal profession, freedom struggle, social and economic reforms, ancient Indian scriptures, politics and governance greatly enriched them.

**BYTE-DROUPADI MURMU**

President Droupadi Murmu noted that Chakravarti Rajagopalachari had left an indelible mark on the history of the country. The President emphasized that working on the ideals of Rajaji would be the truest tribute one could pay to him. The President further expressed hope that the people of the country would draw inspiration from Rajaji's life and legacy, and move forward with the spirit of putting the Nation First.

**BYTE-DROUPADI MURMU**

Speaking on the occasion, Vice President C P Radhakrishnan said that

India's movement away from colonial influence is not a single event, it is an ongoing transformation across governance, law, education, culture, and national identity. He added that Prime Minister Narendra Modi's vision of Gulaami ki Maansikta se azaadi has been translated into action through several initiatives. Vice President highlighted that Raj Bhavans are becoming Lok Bhavans, the PMO is evolving in Seva Teerth, the Central Secretariat is being transformed into Kartavya Bhavan are the reflection of the government's spirit of Seva Bhawna.

**BYTE- C P RADHAKRISHNAN**

**<<<>>> SAKLEN/1517**

**GAURAV DP-I 23.02.2026**

**REV. SHAH- BHARAT TAXI**

Union Coopertion Minister Amit Shah interacted with drivers (Saarthis) of Bharat Taxi in New Delhi. In a video released today, Mr Shah said that Bharat Taxi Cooperative is to empower the drivers by providing them the ownership of their work. He mentioned, the initiative focuses to curb the problems related to private taxi service companies and provide the profit to drivers and not the cooperative.

**BYTE- AMIT SHAH**

**https://x.com/AmitShah/status/2025820561398784198?s=20**

**The Minister further said that the initiative is becoming a platform for the welfare of drivers and safety of passengers. Mr Shah said that there will be nothing hidden in the Bharat Taxi and every information will be given by notification to the Sarathis. He noted that the cooperative taxi service Bharat taxi will become the most transparent cab services in the world.**

**BYTE-AMIT SHAH**

**<https://x.com/AmitShah/status/2025835730904440887?s=20>**

**Highlighting the unique Sarathi Didi initiative of Bharat Taxi, the Minister said that through this feature women passengers can choose women drivers for their rides. Mr Shah also noted that the Sarathis of Bharat Taxi will get insurance benefits and easy loan facilities.**

**<><>SAKLEN/ANKIT/DRISHTI/1355 HRS**

**BHUPENDRA::MEENU EP-I**
**23.02.2026**

**OCEAN SCIENCE CONGRESS**

Goa Chief Minister Pramod Sawant today inaugurated the World Ocean Science Congress 2026 at Dona Paula. The Sciece Congress themed Ocean Health and Sustainable Future focuses on ocean health, climate resilience, marine ecosystems and a sustainable Blue Economy.

Addressing the gathering, Dr. Sawant said that with nearly 25 per cent of country's population living in coastal regions, and in this context, such discussions are vital for fisheries, tourism, the maritime economy and coastal resilience. He stressed the need to strengthen research with the help of institutions like the CSIR-National Institute of Oceanography and National Centre for Polar and Ocean Research.

The Chief Minister said that guided by the vision of Prime Minister Narendra Modi, country is blending its maritime heritage with modern innovation to deliver practical solutions for oceans.

**<>Mahesh Chopade/PANAJI /MAIL/1545HRS.**

**GAURAV DP-I**
**23.02.2026**
**NADDA-HEALTHCARE**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said that the Government is making efforts to position India as a preferred global destination for medical value travel. Mr Nadda said this in a video message during the 8th Edition of Advantage Healthcare India in New Delhi. Mr Nadda said the government views medical travel as a channel of

cooperation that builds confidence and strengthens people-to-people ties between nations. The Minister added that highly skilled medical professionals and modern healthcare infrastructure are offering advanced treatment across a wide range of specialities, including cardiology, oncology, organ transplantation, orthopaedics, and neurosciences. Mr Nadda said that medical value travel represents an important dimension of the country's healthcare engagement with the world and reflects the nation's clinical excellence, internationally benchmarked standards, transparent governance frameworks, and unwavering commitment to patient-centric care.

**BYTE-NADDA in GNR Mail**

Minister of State for Health and Family Welfare Prataprao Jadhav said that the country's health care ecosystem has evolved into a dynamic and integrated system. Mr Jadhav noted that this includes advanced clinical capabilities, digital health innovation, strong pharmaceutical capacity, and a growing network of institutions committed to global engagement.

**BYTE-JADHAV in GNR Mail**

**<><>VISHNU/RISHU/1419**

**GAURAV** **DP-I**
**23.02.2026**
**DAY IMD WEATHER**

India Meteorological Department, IMD has forecast rainfall over Odisha and Andaman and Nicobar Islands till tomorrow. Similar conditions are likely to prevail over East Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, Assam, Meghalaya, Gangetic West Bengal and Telangana. IMD said that there will be a gradual rise in maximum temperature by 3 to 4 degrees Celsius over Northwest parts of the country during next seven days. The weather agency also predicted squally weather to prevail over parts of Bay of Bengal and adjoining Sri Lanka coasts today.

**<><>DRISHTI/SAMARTH/1332 HRS**